## అపర మేధావి అంబేద్కర్ : మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్

తుంగతుర్తి, డిసెంబర్ 6 : ప్రపంచ అపర మేధావి అంబేద్కర్ అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి మాట్లాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ వల్లనే తాను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా అయ్యానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని రాములు గౌడ్, గోపగాని శ్రీను, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు శ్యాంసుందర్, ఆకారపు భాస్కర్, బొంకూరి మధు, బొజ్జ సాయికిరణ్, కొండగడుపుల వెంకటేశ్, బొంకూరి మల్లేశ్, శేఖర్, అంజయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్

## రాష్ట్రంలో రాక్షస పాలన


మోహన్ నాయక్ కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఒంటెద్దు నర్సింహారెడ్డి, నాయకులు

- **బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నరసింహారెడ్డి**

మఠంపల్లి, డిసెంబర్ 6: ప్రజాపాలన అందిస్తారనే నమ్మకంతో కాంగ్రెస్‌కు ఓటు వేసిన ప్రజలకు రాక్షస పాలన ఎలా ఉంటుందో చూపిస్తున్నారని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. మఠంపల్లి మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయగా, ఇటీవల బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా ఒంటెద్దు నర్సింహారెడ్డి శుక్రవారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. సంబంధం లేని వాటర్ ట్యాంక్ విషయంలో శ్రీనివాస్‌రెడ్డిని అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. కాగా, మండలంలోని భీమ్లాతండాలో జరిగిన బానోతు పాచ్యనాయక్ హత్య కాంగ్రెస్ పార్టీ చేసిన హత్యగానే భావించాలన్నారు. హత్య చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. అంతకుముందు మఠంపల్లి ప్రధాన రహదారిపై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలోని బక్కలచ్చితండాలో పార్టీ కార్యకర్త బాణోతు మోహన్‌నాయక్ ఇటీవల మరణించడంతో పార్టీ సభ్యత్వ బీమా చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. చౌటపల్లి గ్రామంలో పార్టీ నాయకుడు పేరం కొండలు తండ్రి ఇటీవల మృతిచెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ జడ్పీటీసీలు బాణోతు జగన్‌నాయక్, కొప్పుల సైదిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు కుందూరు వెంకటరెడ్డి, నాగునాయక్, పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ జక్కుల నాగేశ్వరరావు, డా.కేఎల్‌ఎన్ రెడ్డి, బాలాజీనాయక్, మాజీ సర్పంచ్‌లు కోలాహలం లక్ష్మీనరసింహరాజు, దాసరి వెంకటరమణ, బాబునాయక్, కొండేటి సుధాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ కొమ్ము అరుణ సైదులు, పిండిప్రోలు రామచంద్రయ్య, పల్లె మట్టయ్య, నందిపాటి సోమయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెజిటెడ్ ఉద్యోగం సాధించిన గిరిజన యువతి

- **గతంలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు**


శాంతి

నేరేడుచర్ల, డిసెంబర్ 6: చదువుకు పేదరికం అడ్డుకాదని, కష్టపడి చదివితే ఉద్యోగాలు సాధించొచ్చని నిరూపించింది ఓ మారుమూల తండాకు చెందిన యువతి. నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తోంది. నేరేడుచర్ల మండలం పులగంబండ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని జగనాతండాకు చెందిన అంగోతు రవీందర్ నాయక్, అంబాలి దంపతులు కుమార్తె శాంతి చిన్నతనం నుంచే బాగా చదివేది. 5వ తరగతి వరకు నేరేడుచర్లలోని క్రాంతి స్కూల్‌లో విద్యనభ్యసించిన శాంతి, ఆ తర్వాత తుంగతుర్తి గురుకుల పాఠశాలలో చదివింది. తర్వాత ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయడంతో కష్టపడి చదివి నాలుగు ఉద్యోగాలు సాధించింది. గతంలో గురుకుల జేఎల్ ఫలితాల్లో స్టేట్ 26వ ర్యాంకు, పీజీటీలో 30వ ర్యాంకుతో పాటు టీజీటీ కూడా సాధించింది. ప్రస్తుతం మల్లేపల్లి బీసీ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తోంది. కాగా, గత రెండు రోజుల క్రితం టీజీపీఎస్సీ విడుదల చేసిన ఫలితాల్లో మల్టీజోన్ జనరల్‌లో జూనియర్ లెక్చరర్ (గెజిటెడ్) ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా ఆమెకు పలువురు అభినందనలు తెలిపారు.

## కోదాడలో జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన

- **డీఈఓ అశోక్‌కుమార్**

కోదాడ టౌన్, డిసెంబర్ 6: కోదాడలోని కేసీఆర్ విద్యానిలయంలో ఈ నెల 19,20వ తేదీల్లో సూర్యాపేట జిల్లా సైన్స్ ఫెయిర్ (వైజ్ఞానిక ప్రదర్శన ) నిర్వహిస్తున్నట్లు డీఈవో అశోక్‌కుమార్ తెలిపారు. స్థానిక సీసీఆర్ విద్యానిలయంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా సైన్స్ ఫెయిర్ నిర్వహణ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంఈఓ సలీంషరీఫ్, జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 'విత్తన శుద్ధితో రైతులకు మేలు'

గరిడేపల్లి, డిసెంబర్ 6: వరి సాగులో విత్తన శుద్ధితో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్ తెలిపారు. గడ్డిపల్లి కేవీకే ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన మల్లారెడ్డి అగ్రికల్చర్ కళాశాల విద్యార్థినులు మర్రికుంట గ్రామంలో శుక్రవారం రైతులకు జీవ శిలీంధ్ర నాశని ట్రైకోడెర్మా విరిడి వాడకం వలన కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ మాట్లాడారు.

పెన్‌పహాడ్: గడ్డిపల్లి కేవీకే ఆధ్వర్యంలో మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు స్థానిక జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు మట్టి ప్రాముఖ్యతను, మట్టిని సంరక్షించాల్సిన అవసరాన్ని వివరించారు. ఎంఈఓ నకిరెకంటి రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**డాక్యుమెంట్ పోయినవి**
కొమ్మగాని లింగస్వామి, S/o. నర్సింహ్మ, గ్రా॥ టి.వెల్లెంల, మం॥చిట్యాల, (జి) నల్లగొండ, నాకు చిట్యాల గ్రా॥, మం॥ సర్వే నెం.331 & 332 ప్లాట్ నెం.22లో 250.55 చ॥గ॥ లకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.8978/2008, టి.వెల్లెంల నుండి చిట్యాల ప్రయాణిస్తుండగా పోయినది దొరికినవారు
సంప్ర॥9948354234

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630

# అరాచకాలపై ప్రశ్నిస్తే కేసులా?

- **ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ నాయకుల మండిపాటు**

కోదాడ రూరల్, డిసెంబర్ 6: రాష్ట్రంలోని అధికార పార్టీ చేస్తున్న అరాచకాలను ప్రశ్నించినందుకు బీఆర్‌ఎస్ నాయకులపై అక్రమ కేసులు మోపుతున్నారని, అరెస్టులు చేస్తున్నారని పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్కే నయీం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రుల హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తదితర నేతలపై అక్రమ కేసులు పెట్టడానికి నిరసనగా బీఆర్‌ఎస్ పార్టీ శుక్రవారం హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ఎక్కడికక్కడ స్థానిక నాయకులను అరెస్టు చేశారు. ఈ మేరకు కోదాడ పట్టణ పోలీసులు బీఆర్‌ఎస్ నాయకులు పిట్టల భాగ్యమ్మ, కర్ల సుందర్‌బాబు, చలిగంటి వెంకట్, జానీ ఆర్ట్స్, గొర్రె రాజేశ్, కె.లక్ష్మణ్,ఎస్కే.దస్తగిరి తదితరులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నయీం మాట్లాడారు. అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలను నొక్కలేరని అన్నారు.

పాలకవీడు: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ యువజన నాయకుడు పెరుమాళ్ల సతీశ్, నాయకులు మంద నాగయ్య, వీరబాబు, లక్ష్మణ్, వెంకన్న తదితరులను అరెస్టు చేశారు.

నేరేడుచర్ల: బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్, నాయకులు పల్లెపంగ నాగరాజు, ఇంజమూరి రాజేశ్, నందిపాటి గురవయ్య తదితరులను నేరేడుచర్ల పోలీసులు అరెస్టు చేశారు.

గరిడేపల్లి: బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, నాయకులు వెంకటరమణ, శోభన్‌బాబు, మాశెట్టి శ్రీహరి, కర్నాటి నాగిరెడ్డి, కుక్కునూరు అంజయ్య, చామకూరి అంజి, తెలబాటి నరేశ్ తదితరులను ఎస్‌ఐ నరేశ్ ముందస్తు అరెస్టు చేశారు.

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు మల్లేశ్, రామకృష్ణ, వెంకన్న తదితరులను ముందస్తు అరెస్టు చేశారు.

నడిగూడెం: బీఆర్‌ఎస్ నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్, నాయకులు మేకల వీరబాబు, రఫీ, దున్నా ప్రవీణ్ తదితరులను అరెస్టు చేశారు.

అర్వపల్లి: అర్వపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు కడారి నరేశ్, నాయకులు బైరబోయిన పెద్దులు, మామిడాల రాజలింగం, పులిచెర్ల ప్రభు, శ్రీకాంత్‌ను ముందస్తు అరెస్టు చేసి అర్వపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పెన్‌పహాడ్: బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు దొంగరి యుగంధర్, గ్రామశాఖ అధ్యక్షుడు ఒగ్గు గోపి, నాయకులు దాసరి శ్రీను, యలంల జగన్, మేకల శ్రీనివాస్, బచ్చలకూరి శ్రీను, రమేశ్‌ను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు.

నాగారం: మండలంలో పోలీసులు అదుపులో తీసుకున్న వారిలో యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్, నాయకులు కన్నెబోయిన మల్లేశ్, దోమల బాలమల్లు, అనంతుల సత్తయ్య, సోమయ్య, కుమార్ తదితరులు ఉన్నారు.

నూతనకల్: మండలంలో నాయకులు మొగుళ్ల వెంకన్న, గాద్దుల లింగరాజు, మూరగుండ్ల సైదులు, ఉప్పుల వీరుయాదవ్, వీరమల్ల యాదగిరి తదితరులు అరెస్టయిన వారిలో ఉన్నారు.

తుంగతుర్తి: బీఆర్‌ఎస్ తుంగతుర్తి మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, స్థానిక నాయకులు గోపగాని శ్రీను, గోపగాని వెంకన్న, పోడేటి లతీఫ్, నల్లబెల్లి వెంకటేశ్, తాటిపాముల సుధాకర్ తదితరులు అరెస్టయిన వారిలో ఉన్నారు.


నేరేడుచర్ల పోలీసుల అదుపులో బీఆర్‌ఎస్ నాయకులు


పాలకవీడు పోలీసు స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు


నూతనకల్‌లో..


మేళ్లచెర్వులో..


నడిగూడెం పోలీస్ స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు


బీఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేసిన అర్వపల్లి పోలీసులు


పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు


తుంగతుర్తిలో బీఆర్‌ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు


నాగారం పోలీస్ స్టేషన్ వద్ద అరెస్టు అయిన బీఆర్‌ఎస్ నాయకులు


హుజూర్‌నగర్‌లో బీఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు


గరిడేపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన ఎస్‌ఐ నరేశ్

## హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

సూర్యాపేట లీగల్, డిసెంబర్ 6: హత్య కేసులో ఓ ముద్దాయికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం లింగాల గ్రామానికి చెందిన రణపంగ రాములు(60) తన తండ్రికి చేతబడి చేశాడనే నెపంతో 8 సెప్టెంబర్ 2018న రణపంగ ధనయ్య అనే వ్యక్తి రోకలిబండతో తలపై కొట్టాడు. రాములు మరణించాడని భావించి అక్కడి నుంచి పారిపోయాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు ఆయనను చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న ఓ ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు. రెండ్రోజుల తర్వాత రాములు చనిపోయాడు. దీనిపై మృతుడి కోడలు విజయ పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. సూర్యాపేట రూరల్ ఇన్‌స్పెక్టర్ జి.వెంకటేశ్వర్‌రెడ్డి దోషిపై అభియోగపత్రం దాఖలు చేశారు. అనంతరం న్యాయస్థానం 16 మంది సాక్షులను విచారించింది. ధనయ్యను దోషిగా నిర్ధారిస్తూ సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.గోవర్ధన్‌రెడ్డి శుక్రవారం తీర్పు చెప్పారు. జీవిత ఖైదుతో పాటు రూ.500 జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో మరో 5నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పు వెల్లడించారు.

## విద్యుత్ షాక్‌తో కేబుల్ ఆపరేటర్ మృతి

మఠంపల్లి, డిసెంబర్ 6: విద్యుత్ షాక్‌తో కేబుల్ ఆపరేటర్ మృతిచెందిన ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఏపీలోని పల్నాడు జిల్లా మాదిపాడు గ్రామానికి చెందిన దేశినేని రామారావు (40) రఘునాథపాలెం, కిష్టాపురం గ్రామాల మధ్య కేబుల్ వైర్ లాగుతున్న క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మరణించాడు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

**గరిడేపల్లి మండలంలో..**

గరిడేపల్లి: మండలంలోని ఎల్బీ నగర్ గ్రామానికి చెందిన కర్నె వీరారెడ్డి (45) తన పొలం వద్ద తూములో రాయి పడడంతో ఇనుప పైపుతో తీసే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో పైన ఉన్న విద్యుత్ తీగలు తగిలి షాక్‌తో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## పాత కక్షలతో వ్యక్తిపై హత్యాయత్నం

గరిడేపల్లి, డిసెంబర్ 6: పాతకక్షలతో ఓ వ్యక్తిపై హత్యాయత్నం చేసిన ఘటన శుక్రవారం తాళ్లమల్కాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన అనంతు గురవయ్య(38) పొలం వద్ద పని ముగించుకుని ఇంటికి వస్తుండగా అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు రేగులగడ్డ తండా వద్ద కాపు కాసి ఇనుపరాడ్లతో విచక్షణా రహితంగా దాడి చేశారు. గమనించిన స్థానికులు హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గురవయ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలపడంతో సూర్యాపేట ఏరియా దవాఖానకు తరలించారు. గురవయ్య భార్య గీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

## ఎరువులను ప్రభుత్వ ధరలకే విక్రయించాలి

- **జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి**

తిరుమలగిరి, డిసెంబర్ 6: ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ వివరాలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎరువుల ధరల పట్టికను షాపు ముందు ప్రదర్శించాలని తెలిపారు. ఆయన వెంట ఏడీఏ బాలు, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రావు ఉన్నారు.

## 'విద్యార్థులను క్రమం తప్పకుండా కళాశాలకు పంపాలి'

నడిగూడెం, డిసెంబర్ 6: విద్యార్థులను క్రమం తప్పకుండా కళాశాలకు పంపించాలని స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ విజయనాయక్ అన్నారు. శుక్రవారం కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటి వద్ద విద్యార్థుల చదువుపై శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధన కోసం విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జానీపాష, శ్రీధర్, కృష్ణ, సుజాత, ఉపేందర్ పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్‌కు ఎంపిక

చింతలపాలెం, డిసెంబర్ 6: హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఈ నెల 7వ తేదీ నుంచి 10 వరకు జరగనున్న 71వ రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా కబడ్డీ టోర్నమెంట్‌కు మండలానికి చెందిన జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారిణి పరిమి నాగజ్యోతి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు అభినందనలు తెలిపారు.

**రాష్ట్ర క్రికెట్ జట్టుకు ఎంపిక**

కోదాడ టౌన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి అండర్-17 మహిళా క్రికెట్ పోటీలలో పట్టణానికి చెందిన ఎస్‌ఆర్‌ఎం పాఠశాల 8వ తరగతి విద్యార్థిని చిట్టి భవాని ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి జట్టుకు అర్హత సాధించిందని ఎస్‌ఆర్‌ఎం పాఠశాల చైర్మన్ కేశినేని శ్రీదేవి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల, డిసెంబర్ 6: సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ పందిరి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలగరామయ్య గూడెం నుంచి ముకుందాపురం సబ్‌స్టేషన్ వరకు కొత్తగా 33 కేవీ లైన్ పనులు జరుగుతున్నందున మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు సోమారం, కల్లూరు ఫీడర్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సమస్యాత్మక ఆలయ భూముల పరిశీలన

చింతలపాలెం, డిసెంబర్ 6: మండల పరిధిలోని లోని చింత్రియాల పునరావాస గ్రామంలో సర్వే నంబర్ 601,602లోని 5.07 గుంటల సమస్యాత్మక ఆలయ భూమిని ఉమ్మడి జిల్లా దేవాదాయ, ధర్మాధాయ శాఖ సహాయ కమిషనర్ సులోచన, తాసీల్దార్ సురేందర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి లక్ష్మణ్‌రావు, మండల సర్వేయర్ సత్యనారాయణ, ఆర్‌ఐ వాసుదేవరావు, అర్చకులు అగ్నిహోత్రం కిశోర్ బాబు, ఈవోలు చలపతి, కొండారెడ్డి, వెంకటనారాయణ, శంభిరెడ్డి, గోవిందరెడ్డి, గ్రామస్తులు బస్విరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక పద్ధతుల్లో హుజూర్‌నగర్ బస్టాండ్ నిర్మాణం

- **మంత్రి పొన్నం ప్రభాకర్**



హుజూర్‌నగర్: సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుజూర్‌నగర్, డిసెంబర్ 6: అత్యాధునిక పద్ధతుల్లో హుజూర్‌నగర్ బస్టాండ్ నిర్మాణం చేపడతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి హుజూర్‌నగర్ కొత్త బస్టాండ్‌ను పరిశీలించారు. అనంతరం రూ.2 కోట్లతో గోవిందపురంలో నూతనంగా నిర్మించనున్న వంతెన పనులకు, రూ.8 కోట్లతో నిర్మించనున్న ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ పనులకు శంకుస్థాపన చేశారు.కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనారవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోదాడ టౌన్: కోదాడ ఆర్టీసీ డిపో సుందరీకరణకు కృషి చేస్తామని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం డిపోను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి పరిశీలించిన అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, కమిషనర్ రమాదేవి, డిపో మేనేజర్ శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

కోదాడ రూరల్: కోదాడ, మేళ్లచెర్వు ప్రధాన రహదారి నుంచి వయా కాపుగల్లు మీదుగా రెడ్లకుంట వరకు ఆర్‌అండ్‌రోడ్డు నిర్మాణానికి మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శంకుస్థాపన చేశారు.

## 'సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి'


గరిడేపల్లి: నిరసన వ్యక్తం చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

కోదాడ రూరల్, డిసెంబర్ 6: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు శుక్రవారం మండల విద్యావనరుల కేంద్రం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమగ్ర శిక్షలో గత 18 ఏళ్లుగా పనిచేస్తున్న వారిని క్రమబద్ధీకరించాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించాలని 15 రోజుల క్రితం సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు శాంతియుత నిరసన దీక్షలు, 10 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు తెలిపారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మండల విద్యాధికారికి అందజేశారు.

చింతలపాలెం: సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించి, పే స్కేలు వర్తింపజేయాలని ఎంఈఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని చేపట్టనున్న సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరారు.

తిరుమలగిరి: కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. పోరెల్ల వెంకన్న, సోమేష్, వాణి, శ్యామ్, సత్యనారాయణ, నజీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. సంఘం జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, కాంపాటి శ్రీనివాస్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమస్యలపై ఎంఈఓ గురవయ్యకు వినతిపత్రం అందజేశారు. తేజ, స్పందన, ఝాన్సీరాణి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ మద్దతు తెలిపారు. ఉద్యోగులు షేక్ సయ్యద్, సుదర్శన్, ఉప్పలయ్య, భాగ్యలక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: ఎమ్మార్సీ కార్యాలయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన చేపట్టారు. సంఘం మండల అధ్యక్షుడు వీరస్వామి, వీరలక్ష్మమ్మ, అప్పారావు, పద్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.